క్లుప్తంగా

సాయినాథునికి విశేష పూజలు



పొదలకూరు : పట్టణంలోని శిరిడీ సాయిబాబా మందిరంలో అర్చకులు గురువారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయం అభిషేకాలు, అష్టోత్తర, సహస్రనామ పూజలు, మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. శాశ్వత ఉభయకర్తల గోత్ర నామాలతో పూజలు, సాయంత్రం మందిరంలో భజనలు, రాత్రి పల్లకిసేవ గావించారు. శేజ్‌హారతితో పూజా కార్యక్రమాలు ముగిశాయి.

అయ్యప్పస్వాములకు నిత్యాన్నదానం



పొదలకూరు : పట్టణంలోని శివాలయ ప్రాంగణంలో ఉన్న అయ్యప్పస్వామి దేవస్థానంలో మాలధారణ భక్తులకు అయ్యప్ప సేవా సమాజం ఆధ్వర్యంలో నిత్యాన్నదానం(భిక్ష) చేస్తున్నారు. దాతల సహకారంతో సేవా సమాజం వారు భక్తుల కోసం ప్రత్యేకంగా భిక్షను ఏర్పాటు చేస్తున్నారు. గత 15 రోజులుగా ఈ కార్యక్రమం జరుగుతోందని, కార్తీక మాసం పూర్తయ్యే వరకు మధ్యాహ్నం భిక్షను స్వాములకు ఏర్పాటు చేస్తున్నట్లు వారు వెల్లడించారు.

వెంకటాచలంలో 32.6 మి.మీ వర్షపాతం



మంగళంపాడు వద్ద చెరువును తలపిస్తున్న పొలాలు

వెంకటాచలం : మండలంలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలు రైతులకు ఊరట నిస్తున్నాయి. నిత్యం వర్షం పడుతుండడంతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. కాగా గురువారం మండలంలో 32.6 మి.మీ వర్షపాతం నమోదైంది. దీంతో చెరువుల్లోకి పూర్తిస్థాయిలో నీరు చేరింది.

డిజిటల్ లావాదేవీలపై దృష్టి



కోవూరు : కోవూరు పంచాయతీకి సంబంధించి ఇంటి, కుళాయి పన్నులను చెల్లించే ప్రజలు డిజిటల్ లావాదేవీలపై దృష్టి సారించాలని పంచాయతీ కార్యదర్శి శివకుమార్ తెలిపారు. కోవూరులోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో మొదటి డిజిటల్ పేమెంట్‌ను గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు సంబంధించి ఇంటి, కుళాయి పన్నులతో పాటు ఇతర వాటిని డిజిటల్ లావాదేవీల ద్వారా చేపట్టాలని ఆదేశించి ఉందని, ఈ మేరకు శిక్షణ కూడా ఇచ్చినట్లు తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రావిఆకుపై ఎయిడ్స్ చిహ్నం



ముత్తుకూరు : మండలంలోని నారికేళపల్లి పంచాయతీలో ఉన్న సుబ్బారెడ్డిపాళెం యూపీస్కూల్ తెలుగు పండిట్ సోమా పద్మారత్నం గురువారం రావి ఆకుపై ఎయిడ్స్ చిహ్నాన్ని రూపొందించారు. డిసెంబరు 1వ తేదీన ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఈ నమూనాను ఆవిష్కరించారు. ఎయిడ్స్ మహమ్మారి పట్ల ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని విజ్ఞప్తి చేశారు.

వర్షాలపై టోల్‌ఫ్రీ నంబర్

కొడవలూరు : వర్షాల కారణంగా గ్రామాల్లో రాకపోకలకు ఇబ్బంది కలిగితే మండల పరిషత్ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్‌కు తెలియజేయాలని ఈఓపీఆర్డీ వి.డేవిడ్ గురువారం తెలిపారు. వర్షం కారణంగా రోడ్లపై వర్షపునీరు నిలిచి ఉన్నా, మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తూ రాకపోకలకు ఇబ్బంది ఉంటే వెంటనే 98498 61539 టోల్ ఫ్రీ నంబర్‌కు తెలియజేయాలని కోరారు.

పార్టీలకతీతంగా జగనన్న పాలన

- 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో నేతల వెల్లడి



విడవలూరు : పార్టీ జెండా ఆవిష్కరణలో వైఎస్సార్‌సీపీ నేతలు

విడవలూరు : సీఎం వైఎస్ జగనన్న కుల, మత, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు జెడ్పీటీసీ సభ్యుడు తుమ్మల లక్ష్మయ్య అన్నారు. మండలంలోని గాదెలదిన్నె గ్రామ పంచాయతీలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూండ్ల అచ్యుత్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ బెజవాడ గోవర్ధన్‌రెడ్డి కలిసి వరిణి, దండిగుంట, గాదెలదిన్నె గ్రామాల్లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభించారు. అనంతరం పార్టీ మండల గౌరవాధ్యక్షుడు కాటంరెడ్డి నవీన్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరాయని వివరించారు. ప్రజలు వైఎస్సార్‌సీపీని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, సర్పంచ్‌లు సుప్రజ, మల్లికార్జున, ఎంపీటీసీ భక్తవత్సల, స్థానిక నేతలు పాశం శ్రీహరిరెడ్డి, బి.శ్రీధర్, కె.మస్తానయ్య, వినయ్, బి.వెంకటరావు, పవన్ పాల్గొన్నారు.

పేదల ఆర్థికాభివృద్ధే ధ్యేయం

కొడవలూరు : పేదల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎంపీపీ గాలి జ్యోతి అన్నారు. మండలంలోని రామన్నపాళెంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయంలో గ్రామానికి అందిన రూ.14.73 కోట్ల సంక్షేమ పథకాలను బోర్డుపై ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పేదలకు ఎలాంటి సిఫార్సు లేకుండా నేరుగా పథకాలు అందించడం ద్వారా వారు ఆర్థిక ఇబ్బందుల నుంచి బయట పడడంతోపాటు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఈఓపీఆర్డీ డేవిడ్ మాట్లాడుతూ నేరుగా అర్హులకు నగదు అందేలా 33 పథకాలను అమలు చేస్తున్న ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని తెలియజేశారు. తొలుత గ్రామ కూడలిలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కాకి ధనమ్మ, పార్టీ నేతలు కె.శ్రీనివాసులు, పి.సాయి మోహన్‌రెడ్డి, జి.సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రతిఒక్కరికీ పథకాలు చేరాలి

పొదలకూరు : ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతిఒక్కరికీ చేరాలని వైస్ ఎంపీపీ వేణుంబాక చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. పొదలకూరు మండలం మొగళ్లూరు సచివాలయంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని మండల జేసీఎస్ కన్వీనర్ బచ్చల సురేష్‌కుమార్‌రెడ్డితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వర్షంలోనే ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్లను అందజేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల లక్ష్మి, సెక్రటరీ నాగరాజు, పార్టీ మండల కన్వీనర్ పెదమల్లు రమణారెడ్డి, సచివాలయ కన్వీనర్ యాతం పెంచలరెడ్డి, పార్టీ నేత ఎ.గంగిరెడ్డి పాల్గొన్నారు.

జగనన్నే సీఎం కావాలి

ముత్తుకూరు : ఏపీకి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే మళ్లీ సీఎం కావాలని సచివాలయ మండల కన్వీనర్ నెల్లూరు శివప్రసాద్, ఎంపీపీ గండవరం సుగుణ అన్నారు. నేలటూరు సచివాలయంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ, సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకే చేరవేసింది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనన్నారు. సర్పంచ్ కనకయ్య, పార్టీ నేతలు శీపారెడ్డి రామ్మోహన్‌రెడ్డి, ఈపూరు గిరిధర్‌రెడ్డి, సీపారెడ్డి జానకిరామ్‌రెడ్డి, ఎంపీడీఓ లక్ష్మణకుమార్ పాల్గొన్నారు.

ఆశీర్వదించండి

తోటపల్లిగూడూరు : రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి ఇసనాక రమేష్‌రెడ్డి అన్నారు. వరకవిపూడి సచివాలయంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అన్నిరంగాలు అభివృద్ధి చెందాయన్నారు. అనంతరం పార్టీ నేతలు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు ఉప్పల శంకరయ్యగౌడ్, జేసీఎస్ మండల కన్వీనర్ తలమంచి సురేంద్రబాబు, స్థానిక నేత కూపాటి కృష్ణారెడ్డి, ఈఓపీఆర్డీ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

మనుబోలు : ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని వైఎస్సార్‌సీపీ నేత గుండాల ఆదినారాయణ అన్నారు. మండలంలోని కట్టువపల్లిలో పార్టీ నేత సన్నారెడ్డి భారతమ్మ ఆధ్వర్యంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. తొలుత కట్టువపల్లి గ్రామాభివృద్ధి సూచక బోర్డును ప్రారంభించారు. వలంటీర్లకు మెటీరియల్‌ను అందజేసి పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు మోసపూరిత మాటలను నమ్మవద్దని, సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గుండాల చందన, ఎంపీడీఓ ప్రసాద్, సర్పంచ్ వెంకటరమణయ్య, వైఎస్సార్‌సీపీ నేతలు సన్నారెడ్డి జానకి రామిరెడ్డి, బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి, ముంగర రవీంధర్‌రెడ్డి పాల్గొన్నారు.

అన్నివర్గాలకు ప్రాధాన్యం

ఇందుకూరుపేట: సీఎం జగనన్న పాలనలో అన్నివర్గాలకు సముచిత ప్రాధాన్యం లభిస్తోందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మావులూరు శ్రీనివాసులురెడ్డి, ఏపీ ఎల్డీఏ చైర్మన్ గొల్లపల్లి విజయకుమార్ తెలిపారు. మండలంలోని మైపాడులో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. తొలుత స్థానిక నేతలతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ శ్రీహరికోట జయలక్ష్మి, సర్పంచ్ సంగం వెంకయ్య, ఎంపీటీసీ రమణయ్య, స్థానిక నేతలు శ్రీహరికోట ప్రసాద్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

పెనుబల్లిలో..

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : మండలంలోని పెనుబల్లి సచివాలయంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు చెర్లో సతీష్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే కాలంలో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు కావాలంటే వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాసులు, సర్పంచ్ పెంచలయ్య, ప్రసాద్, రఘురామయ్య, వినోద్, ప్రదీప్, రాజారెడ్డి పాల్గొన్నారు.



బుచ్చిరెడ్డిపాళెం రూరల్: పెనుబల్లిలో..



పొదలకూరు : జోరు వర్షంలోనూ ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరిస్తున్న ప్రజాప్రతినిధులు



ఇందుకూరుపేట: మైపాడులో..

పాటూరులో..

కోవూరు : మండలంలోని పాటూరులో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభించారు. అనంతరం డీఏపీబీ చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి మాట్లాడుతూ మడమతిప్పని నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, ఆయన్ను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పార్వతి, జెడ్పీటీసీ సభ్యులు శ్రీలత, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, సచివాలయ కన్వీనర్ ప్రసాద్, పార్టీ మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ నరసింహారెడ్డి, ఎంపీడీఓ శ్రీహరి పాల్గొన్నారు.



కొడవలూరు : రామన్నపాళెంలో..



ముత్తుకూరు : నేలటూరులో..



తోటపల్లిగూడూరు : వరకవిపూడి సచివాలయంలో..



మనుబోలు : మాట్లాడుతున్న ఆదినారాయణ



కోవూరు : మాట్లాడుతున్న నిరంజన్‌బాబురెడ్డి

పరిశుభ్రమైన నీటిని అందించండి



మాట్లాడుతున్న పోర్టు ప్రతినిధులు

ముత్తుకూరు : అదాని కృష్ణపట్నం పోర్టు ద్వారా నిర్వహించే ఆర్వో ప్లాంట్ల ద్వారా స్థానికులకు పరిశుభ్రమైన తాగునీరు అందించాలని కార్పొరేట్ వ్యవహారాల హెడ్ వేణుగోపాల్ అన్నారు. ఆర్వో ప్లాంట్ల ఆపరేటర్ల రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. పోర్టు పరిధిలోని సీఎస్సార్ విభాగంలో ఉన్న ఆరు ఆర్వో ప్లాంట్ల ద్వారా ప్రతిరోజూ 20 వేల మందికి తాగునీరు అందిస్తున్నారని తెలిపారు. సక్రమంగా సరఫరా చేసేందుకు నీటి వినియోగదారుల పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేశారని వివరించారు. ఎటువంటి అవరోధాలు, విమర్శలకు తావులేకుండా తాగునీరు సరఫరా చేయాలన్నారు. ఫైనాన్స్ హెడ్ శ్రీకాంత్, అడ్మిన్ హెడ్ గంగాసతీష్, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

క్షయ బాధితులకు ప్రభుత్వం ఆసరా



క్షయ బాధితులకు ఫుడ్ బాస్కెట్ల పంపిణీ

కొడవలూరు : క్షయ బాధితులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆసరాగా నిలుస్తోందని టీబీ కంట్రోల్ సూపర్‌వైజర్ ఎం.సత్యనారాయణ తెలిపారు. కొడవలూరు పీహెచ్‌సీలో 17 మంది క్షయ బాధితులకు ఫుడ్ బాస్కెట్స్‌ను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎంటీబీఎంబీవై(ప్రధాన మంత్రి టీబీ ముక్త భారత్ యోజన) పథకం కింద క్షయ బాధితులకు రూ.500 విలువైన పప్పు దినుసులు, వంట నూనెలతో కూడిన ఫుడ్స్ బాస్కెట్స్‌ను కేంద్రం అందిస్తోందన్నారు. క్షయ లక్షణాలున్న వారు పీహెచ్‌సీలో సంప్రదిస్తే ఉచితంగానే వైద్యం అందించి నయం చేస్తారన్నారు. టీబీ రహిత రాష్ట్రంగా మారాలంటే ప్రతిఒక్కరూ ప్రభుత్వ వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్యాధికారులు ఎం.రామకృష్ణ, జి.బాలచంద్రబాబు, సీహెచ్‌ఓ టి.సోమశేఖర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'వెంకటేశ్వర'లో మెగా రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

కొడవలూరు : మండలంలోని నార్తురాజుపాళెంలో ఉన్న వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, లయన్స్ క్లబ్ ఆఫ్ నెల్లూరు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సంయుక్తంగా గురువారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. 176 మంది విద్యార్థులు, అధ్యాపకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదాతలను కళాశాల చైర్మన్ డాక్టర్ పి.గుణశేఖర్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వి.అనిల్‌కుమార్, ఎన్ఎస్ఎస్ పీఓ పి.రవికుమార్, హెచ్‌డీఎఫ్‌సీ నెల్లూరు సిటీ హెడ్ వీరభద్రరావు, రెడ్‌క్రాస్, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రోత్సాహంతో అభివృద్ధి చేయాలి

- డైట్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్



సూచనలు ఇస్తున్న డైట్ కళాశాల ప్రిన్సిపల్

కొడవలూరు : ప్రభుత్వ ప్రోత్సాహంతో పాఠశాలలను అభివృద్ధి చేయాలని డైట్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రమేష్ సూచించారు. మండలంలోని గండవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన కాంప్లెక్స్ సమావేశాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేయడంతో పాటు మెరుగైన బోధన పద్ధతులు అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. విద్యార్థుల నోట్స్‌లను ప్రతిరోజూ పరిశీలించాలని, తద్వారా విద్యార్థులు వెనుకబడకుండా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఆయన వెంట డైట్ కళాశాల అధ్యాపకులు బీఎస్.దాస్, కె.విజయచంద్ర, పాఠశాల హెచ్ఎం జి.శ్రీనివాసరావు ఉన్నారు.

నేడు మంత్రి కాకాణి రాక

పొదలకూరు : రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి శుక్రవారం ఉదయం 10.30 గంటలకు తహసీల్దార్ కార్యాలయానికి విచ్చేసి ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని తహసీల్దార్ కె.వీరవసంతరావు శుక్రవారం తెలిపారు. మండల స్థాయి అధికారులంతా పాల్గొంటారని పేర్కొన్నారు. భూ సమస్యలు ఉన్నవారు అర్జీలను అందజేయవచ్చని చెప్పారు.

నేడు బుచ్చిరెడ్డిపాళెంలో ఎమ్మెల్యే ప్రసన్న పర్యటన

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : మండలంలోని అంబేడ్కర్ భవన్‌లో శుక్రవారం కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి చేతులమీదుగా వ్యవసాయ భూములకు సంబంధించి పట్టాలను రైతులకు పంపిణీ చేస్తారని వైఎస్సార్‌సీపీ బుచ్చిరెడ్డిపాళెం టౌన్, రూరల్ అధ్యక్షులు మల్లారెడ్డి, సతీష్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కార్యక్రమానికి రైతులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

చౌకచర్లలో చేపల చెరువు వేలం

విడవలూరు : మండలంలోని చౌకచర్ల గ్రామంలో చేపల చెరువు వేలంపాట గురువారం జరిగింది. గ్రామానికి చెందిన ప్రతాప్ రూ.1.26 లక్షలకు చెరువును దక్కించుకున్నట్లు ఎఫ్‌డీ సురేష్ తెలిపారు. కార్యక్రమంలో ఫిషరీస్ అసిస్టెంట్ నాగరాజు, సర్పంచ్ వినోద్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పడిపూజ



కొడవలూరు : మండలంలోని నార్తురాజుపాళెంలో ఉన్న ద్వారకామయి శిరిడీ సాయిబాబా మందిరంలో అయ్యప్పస్వామికి గురువారం పడిపూజ, భజన, అభిషేకాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. 'హరిహర తనయ అయ్యప్ప సేవా సమాజం' ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో గురుస్వామి కుప్పాల నాగేశ్వరరావు ఆలపించిన అయ్యప్ప భక్తిగీతాలు ఆకట్టుకున్నాయి. పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు స్వామివారి పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. వేమారెడ్డి మనోజ్‌కుమార్‌రెడ్డి, చక్రధర్, ఉభయ కర్తలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో సేవా సమాజం అధ్యక్షుడు దేవళ్ల మోహన్‌రెడ్డి, సభ్యులు పేట మధు, చరణ్, వి.రవి, పి.శివ పాల్గొన్నారు.

జాతీయ పోటీలకు జేబీఆర్ విద్యార్థి



సాత్విక్‌ను అభినందిస్తున్న ఎంఈఓ, పాఠశాల సిబ్బంది

కోవూరు : మండల కేంద్రంలోని జేబీఆర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి ఎ.సాత్విక్ జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికయ్యాడు. ఇటీవల మన్యం జిల్లా పార్వతీపురం మండలం జోగిపేట గ్రామంలో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్‌లో అండర్-17 ఆర్చరీ విభాగంలో సాత్విక్ ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు రాష్ట్రం నుంచి ఎంపికయ్యాడు. ఈ మేరకు పాఠశాలలో గురువారం సాత్విక్‌కు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి మాట్లాడుతూ ఈ పాఠశాలకు చెందిన విద్యార్థి జాతీయస్థాయి పోటీలకు ఎంపికవడం గర్వకారణమన్నారు. అనంతరం ఆర్చరీ కోచ్ భరద్వాజ్‌ను ఎంఈఓ రహీమ్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీహరి, ఉపాధ్యాయులు షరీఫ్, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ సునీల్ పాల్గొన్నారు.

విద్యార్థుల పుస్తకాలను పరిశీలించాలి



మాట్లాడుతున్న ఎంఈఓ రహీమ్

కోవూరు : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల పుస్తకాలను ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఎంఈఓ రహీమ్ అన్నారు. మండలంలోని పాటూరు పంచాయతీ చెంచమ్మతోపు, చక్కిరాలదిబ్బ ప్రాథమిక పాఠశాలను ఆయన గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు సంబంధించి వర్క్‌బుక్స్‌లో ఏమైనా తప్పులు ఉంటే సరిచేయాలని, విద్యార్థుల్లో దాగున్న నైపుణ్యాలను వెలికితీసేలా చొరవ తీసుకోవాలన్నారు. అనంతరం జేబీఆర్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులకు జరుగుతున్న కాంప్లెక్స్ స్థాయి శిక్షణ కార్యక్రమంలో పాల్గొని, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

కార్తీక లక్ష దీపోత్సవానికి సర్వం సిద్ధం





నగరంలోని వీఆర్సీ మైదానంలో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి ఆదివారం వరకు నిర్వహించనున్న కార్తీక మాస లక్ష దీపోత్సవానికి సర్వం సిద్ధమైంది. రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, టీటీడీ ఢిల్లీ స్థానిక సలహామండలి చైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. – నెల్లూరు(బృందావనం)

ఫొటోలతో బెదిరింపులు

- నిందితుడిపై పోక్సో కేసు నమోదు

నెల్లూరు(క్రైమ్): నువ్వంటే నాకిష్టం.. పెళ్లి చేసుకుంటానంటూ ఓ చిన్నారితో ఫొటోలు, వీడియోలు తీసుకొని.. విషయాన్ని ఎవరికైనా చెప్తే ఫొటోలను అందరికీ పంపుతానని బెదిరించాడు. చివరికి చిన్నారి తండ్రికి పంపడంతో ఆయన ఫిర్యాదు మేరకు నిందితుడిపై పోక్సో కేసును పోలీసులు నమోదు చేశారు. వివరాలు.. ప్రకాశం జిల్లాకు చెందిన ఓ వ్యక్తి తన కుటుంబంతో కలిసి ఉపాధి నిమిత్తం నెల్లూరుకు మూడేళ్ల క్రితం వచ్చారు. సంతపేటలోని గుప్తా పార్కు వద్ద ఓ స్కూల్ బిల్డింగ్ నిర్మాణ పనులు చేస్తూ తన పెద్ద కుమార్తెతో కలిసి అక్కడే ఓ గదిలో ఉంటున్నారు. అతని వద్ద అశోక్‌తో పాటు కొందరు పనులు చేసుకుంటూ అక్కడే ఉంటున్నారు. ఈ క్రమంలో రూ.రెండు లక్షల అడ్వాన్స్ తీసుకొని కొంతకాలం పనిచేసి ఎవరికీ చెప్పకుండా జమ్మలమడుగుకు అశోక్ వెళ్లిపోయారు. రూ.60 వేలను ఇవ్వాల్సి ఉండటంతో జమ్మలమడుగుకు యజమాని వెళ్లి నిలదీశారు. పది రోజుల్లో ఇస్తానని చెప్పడంతో తిరిగి నెల్లూరొచ్చారు. ఈ నేపథ్యంలో తన యజమాని కుమార్తెతో సన్నిహితంగా ఉన్న ఫొటోను అశోక్ ఈ నెల 24న పంపారు. డబ్బులడిగితే ఫొటోలు, వీడియోలను అందరికీ పంపుతానని బెదిరించాడు. ఊహించని పరిణామంతో కంగుతిన్న తండ్రి తన కుమార్తెను నిలదీయగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో సంతపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.